హైదరాబాద్ వార్త

ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలి

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: భారత తొలి తెలుగు విప్లవ వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని బోడుప్పల్, కేశవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గందమల్ల నరేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం బోడుప్పల్, వేంకటేశ్వరనగర్ కాలనీలో సర్ధార్ పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు పంజాల జైహింద్‌గౌడ్, బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు సీస వెంకటేశ్‌గౌడ్, కొత్త చక్రపాణిగౌడ్, ఉప్పల్ గోపా అధ్యక్షుడు కె.రామకృష్ణగౌడ్, వేంకటేశ్వరనగర్ కాలనీ అధ్యక్షుడు ఇ.ఆనంద్‌గౌడ్, మారుతినగర్ కాలనీ అధ్యక్షుడు రాంబాబుగౌడ్, లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, నెర్థం భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గందమల్ల నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్‌బండ్ పైన పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న నెర్థం భాస్కర్‌గౌడ్, చిత్రంలో గందమల్ల నరేందర్‌గౌడ్ తదితరులు

ఇద్దరు అంతరాష్ట్ర దొంగల అరెస్టు

-25.8తులాల బంగారు ఆభరణాలు, రూ.23వేల నగదు స్వాధీనం

చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త: చంచల్‌గూడ జైలులో పరిచమైన ఇద్దరు కరడుగట్టిన అంతరాష్ట్ర దొంగలు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన భారీఎత్తున బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసులో ఆదివారం అరెస్టు అయ్యారు. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసుల సహాయంతో అరెస్టుకు సంబంధించి వివరాలు ఆదివారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పావల్లి వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బి.ఆనంద్, చిక్కడపల్లి సబ్ డివిజన్ ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్, సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ ఎన్.రంజిత్‌కుమార్, చిక్కడపల్లి డిఐ ఎం.శంకర్, ఇన్‌స్పెక్టర్ రాజూనాయక్ తదితరులు పాల్గొన్నారు. అరెస్టు అయిన ఇద్దరి దొంగల నుంచి 25.8తులాల బంగారు ఆభరణాలు రూ.23వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

అంతరాష్ట్ర దొంగలైన దార్ల నేహా మియా అలియాస్ నేహిమియా అలియాస్ బ్రూస్‌లీ(28) కర్ణాటక రాష్ట్రంలోని ధర్వాడ్ జిల్లా హుబ్లీ గాంధివాడకు చెందిన ఇతడు నగరంలో కొంపల్లిలో తాత్కాలిక పునరావాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. మరోఅంతరాష్ట్ర నేరస్తుడైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతానికి చెందిన రాయుడు చైతన్య సాయికుమార్(34) ప్రస్తుతం అంబర్‌పేట పోలీసులైన్ హనుమాన్ దేవాలయం వద్ద నివాసముంటున్నాడు.వీరిరువురు గత కొన్ని సంవత్సరాల నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో దొంగతనాలకు దోపిడీలకు పాల్పడుతున్నాడు. బ్రూస్‌లీపై 64 కేసులు నమోదు కాగా, హైదరాబాద్ నగరంలో 2016 మే 14న గోపాలపురం పోలీసుస్టేషన్ పరిధిలో పీడీయాక్ట్ కింద కేసు కూడా నమోదైంది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో 18కేసులు, 24 కేసులు, 5 కేసులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 5 కేసులు, కర్ణాటక రాష్ట్రంలో 12 కేసులు నమోదై ఉన్నట్లు వివరించారు. ఈ నెల 13న చంచల్‌గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన బ్రూస్‌లీ చేసిన నేరాల నుంచి విముక్తి పొంది సాధారణ జీవితాన్ని గడపాల్సి ఉండగా ఇతడి ప్రవర్తనలో మార్పు రాకపోగా తిరిగి దొంగతనాలకు పాల్పడడం ప్రారంభించి చివరకు 15న బంగారు ఆభరణాల చోరీ కేసులో అరెస్టు అయి జైలుపాలయ్యాడు.

బ్రూస్‌లీకి సహకరిస్తున్న రాయుడు చైతన్యసాయి కుమార్‌పై కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ పోలీసు స్టేషన్‌లో దాదాపు 67 కేసులు నమోదు అయి ఉన్నట్లు డీసీపీ వివరించారు.

జైలులో ఉన్న బ్రూస్‌లీ బెయిల్‌పై బయటకు రావడానికి చైతన్యసాయికుమార్ ఆర్థికంగా సహకరించాడు. దీంతో బెయిల్‌పై బయటకు వచ్చిన రెండు రోజులకే స్వాతంత్ర్య దినోత్సవం నాడే చిక్కడపల్లిలో భారీఎత్తున బంగారు ఆభరణాలను దొంగిలించాడు. కాగా రాయుడు చైతన్యసాయికుమార్ 2015 సంవత్సరం నుంచి నేటి వరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసుకమిషనరేట్ల పరిధిలో 18కేసులు, 20 కేసులు, 18 కేసులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక కేసు మొత్తం 57 కేసులు నమోదై ఉన్నట్లు వివరించారు. వీరిరువురు బంగారు ఆభరణాలను దొంగి లించి వాటిని విక్రయించాలని చేస్తున్న ప్రయత్నంలో బాగంగా ఆది వారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద వీరిరువురిని అనుమానాస్పదస్థితిలో కనిపించగా చేసిన దొంగతనాలను అంగీకరించడంతో వీరిని అదుపులోకి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జూడిసియల్ కస్టడికి తరలించామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి

మన గుండె భద్రమేనా?

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: "మంచి ఎనర్జీతో షటిల్ ఆడుతున్న ఓ పాతికేళ్ల యువకుడు..అప్పటివరకూ బాగుండి అకస్మాత్తుగా కుప్పకూలిపోతాడు..కారణం సడన్ హార్ట్ అరెస్ట్. డ్యాన్స్ చేస్తున్న యువతి అకస్మాత్తుగా కుదేలై కిందపడిపోతుంది..దానికీ కారణం హఠాత్తుగా గుండె ఆగిపోవడం!

పోలీస్ కావాలన్న లక్ష్యంతో సెలక్షన్ కోసం పరుగెత్తుతున్న ఓ యువకుడు పరుగు మధ్యలోనే పడిపోతాడు..చాలా జోష్‌తో జిమ్‌లో వ్యాయామం చేస్తున్న టీనేజ్ కుర్రాడు నేలకూలిపోతాడు. వీటన్నింటికీ కారణం.. అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం!

ఇటీవల ఇలాంటి కేసులను ఎక్కువగా చూస్తున్నాం. యువత ఇలా ఎందుకు కుప్ప కూలిపోతున్నారు.. కారణాలేంటి?

యువకుల్లో చాలా మంది ఆకస్మాత్తుగా గుండె ఆగిపోయి (కార్డియాక్ అరెస్ట్ కారణంగా) హఠాన్మరణాల పాలవుతున్నారు. ఇటీవల కొన్ని అధ్యయనాలు చెప్పేదేమిటంటే..ఈ ధోరణేమీ కొత్తది కాదు. ముందు నుంచీ ఉన్నదే. కాకపోతే ఇటీవల సోషల్ మీడియా చురుకుదనం కారణంగా ఇలాంటి విషయాలు విస్తృతంగా వైరల్ అయిపోతుండటంతో అందరికీ తెలుస్తున్నాయంటున్నారు నిపుణులు. ఈ తరహా హఠాన్మరణాలు మునుపటి కంటే 16 శాతం పెరిగాయి. ఈ ఏడాది 18.6లక్షల మందికి గుండె జబ్బులు వచ్చాయి.

అకస్మాత్తుగా మృతిచెందడానికి ఒక్క గుండెపోటే కచ్చితమైన చాలామంది పొరబడుతుంటారు. గుండెపోటు కూడా ఒక కారణమైనప్పటికీ ఇతర కారణాలు ఉండవచ్చు. కార్డియాక్ అరెస్టుకూ, గుండెపోటుకూ మధ్య తేడా ఉంది. స్పందిస్తూ ఉన్న గుండె ఆకస్మాత్తుగా ఆగిపోవడాన్ని కార్డియాక్ అరెస్ట్ అనీ, ఆ కారణంగా మృతిచెందడాన్ని సడన్ కార్డియాక్ డెత్ అనీ చెప్పవచ్చు. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. వీటిల్లో ప్రధానమైన కారణం గుండెపోటు. అయితే కొంతమందిలో వేరే కారణాల వల్ల కూడా కార్డియాక్ అరెస్ట్ రావచ్చు. ఉదాహరణకు వారికి చిన్నప్పట్నుంచే గుండె సంబంధ కొన్ని సమస్యలు ఉండటం, ఆకస్మాత్తుగా అవి ఒకేసారి బయటపడటంతో హఠాత్తుగా గుండె ఆగిపోతుంది. గుండె స్పందనలు క్రమం తప్పకుండా జరుగుతుండటానికి గుండెలోని ఒక ఎలక్ట్రిక్ కేంద్రం నుంచి ఒకే తీరున ఎలక్ట్రిక్ తరంగాలు వెలువడుతుంటాయి. ఆ [illegible] లు

మిగతా 3లో

ఈ ఏడాది 18.6లక్షల మందికి హృద్రోగం

16శాతం పెరిగిన హఠాన్మరణాలు

యువతలో పెరుగుతున్న కార్డియాక్ అరెస్టులు

నియమబద్ధమైన జీవనశైలితోనే ముప్పు నివారణ

సాయి రవి శంకర్
సీనియర్ కార్డియాలజిస్ట్
ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్

ఏటా పరీక్షలు చేయించుకుంటే 50 శాతం నివారించవచ్చు

చాలామంది ఈ తరహా మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ల కారణంగా చూపుతున్నారుగానీ ఇందుకు శాస్త్రీయమైన రుజువులు లేవు. ఇప్పటికైతే కోవిడ్ వ్యాక్సిన్‌కూ గుండెపోట్లకూ నేరుగా సంబంధం ఉన్నట్లుగా ఆధారాలేవీ లేనందున ఇలాంటి అపోహలను వ్యాప్తి చేయడం సరికాదని డాక్టర్ సాయి రవి శంకర్ తెలిపారు. వ్యాక్సిన్ తీసుకున్నవారికి, వ్యాక్సిన్ తీసుకోని వారికి కూడా గుండె జబ్బులు వస్తున్నాయని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మిగతా 3లో

మందుబాబులపై కొరడా

వీకెండ్ తనిఖీల్లో 272 మంది అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: మందుబాబులపై సైబరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం రాత్రి డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 272 మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 227 టూ వీలర్, 15 త్రి వీలర్, 29 ఫోర్ వీలర్ వాహనదారులతో పాటు మరొక భారీ వాహనదారుడు ఉన్నారు. పట్టుబడ్డ వారిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని పోలీసులు వెల్లడించారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారిలో ఎక్కువ శాతం 20 నుంచి 40 సంవత్సరాల వయస్కులు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆర్.కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షకు 15 బిసి సంఘాల మద్దతు హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షకు 15 బిసి సంఘాలు మద్దతు ప్రకటించాయి. అర్ధశతాబ్దానికిపైగా ఆర్.కృష్ణయ్య పోరాడి వేలాది హాస్టల్స్, వందలాది గురుకులాల పాఠశాలలు మంజూరు చేయించారని, అలాగే లక్షలాది మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజులు రీయంబర్స్‌మెంట్, తదితర ఎన్నో పథకాలను సాధించారని, నేడు బిసిలకు చదువు కుంటున్నారంటే ఆది ఆర్.కృష్ణయ్య పుణ్యమేనని బిసి సంఘాల నాయకులు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజీ, అనంతయ్య, వేములు రామకృష్ణ, సి.రాజేందర్‌ముదిరాజ్ తదితరులు పేర్కొన్నారు. 1986లోనే ఆర్.కృష్ణయ్య పోరాడి బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్‌లు సాధించిన ఘనత ఆయనదేనని, ఇప్పుడు 42 శాతం కల్పించాలని సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నారని, దీనికి యావత్ బిసి జాతీ మద్దతు పలకాలని వారు విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్

విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల(జీహెచ్‌ఎంసీ) ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేద్దామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ముషీరాబాద్ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల ప్రక్రియ కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాయిబాబా హాజరవగా, ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పార్లమెంట్ లీగల్‌సెల్ అధ్యక్షులు కే.పరశురాం హాజరై నియోజక వర్గంలోని ఓటర్లను 25వేలకు ఒక క్లస్టర్‌గా ఏర్పరిచి, క్లస్టర్ ఇన్చార్జ్‌లను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ శహర్ హమారా, హైదరాబాద్ హమారా, మేయర్ హమారా అనే నినాదంతో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్ట పరుస్తూ స్థానిక ఎన్నికలలో విజయం సాధించటానికి తగిన వ్యూహాలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. ఎన్నిలలో ఇతర పార్టీలతో పొత్తు ఉన్నా లేకున్నా, తెలుగుదేశం పార్టీ స్వతంత్రంగా అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎం.కే.బోస్, పరశురామ్, ఎస్.ప్రకాష్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్‌గౌడ్, బి.రాజు, జి.శంకర్, చిత్ర, యాదగిరి, శుక్రవేది, రవిగౌడ్, సత్యనారాయణ, కృష్ణస్వామి, కుమారస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

గురుమూర్తికి 'నృత్యప్రణామ్'

రవీంద్రభారతి, ఆగస్టు 17 ప్రభాతవార్త : సికిందరాబాద్ మ్యూజిక్ కళాశాల పూర్వ ఉపాధ్యాయురాలు, ప్రముఖ నాట్యాచారిణి మంజుల శ్రీనివాస్‌ను ఆమె శిష్య బృందం ఘనంగా సత్కరించింది. రవీంద్రభారతిలో ఆదివారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో 'నృత్యప్రణామ్' పేరుతో 250మంది నర్తకిలు గురుభక్తిని చాటేలా ఇచ్చిన భరతనాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. స్వాగతం కృష్ణ.. ముద్దుగారే యశోద.. మాధవ కేశవ.. నర్తన.. గోవర్ధనగిరిధారి.. వంటి పలు అంశా లతో అద్భుత హావభావాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ తన వద్ద భరతనాట్యం నేర్చుకుని నేడు ఎంతోమందికి ఈ కళలో శిక్షణ ఇస్తూ అత్యున్న స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మంజుల శ్రీనివాస్ ప్రముఖ శిష్యులైన ప్రమోద్‌కుమార్‌రెడ్డి, రవి చంద్ర, లలితా వినోద్, మంతా మాధవిశర్మ, సాయిశ్రీ, అరుణ్‌జ్యోతి, కావ్య రావు, గీతాపూజితలతోపాటు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, అబి. నేత్రి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యం వహించాయి.

శిష్యబృందంతో మంజుల

ఎక్సైజ్ ఓఎస్డీ ముడుపుల

బాగోతాన్ని ఆపండి

బదిలీలు, పదోన్నతులు వెంటనే ఇవ్వాలి- సిఎంకు బిసి పొలిటికల్ జెఎసి డిమాండ్

సైఫాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని శాఖల ఉద్యోగులు పదోన్నతులు, బదిలీలతో సంతోషంగా ఉంటే ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ విచారం వ్యక్తం చేశారు. డిపిసి గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని, ఈలోగా పదోన్నతులు, బదిలీలు చేయకపోతే మళ్ళి ఒక ఏడాది పడుతుందని, మూడు డిపార్ట్‌మెంట్‌లు వెరిఫై చేసి నెల రోజులు గడిచినప్పటికి మంత్రి ఓఎస్డీ అడ్డుపడుతున్నారని తెలిసిందని ఆయన ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా బదిలీలు జరగకపోవడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. డిప్యూటి కమిషనర్‌లు జాయింట్ కమిషనర్లుగా పదోన్నతులు పొందితే ఆమ్యామ్యాలు రావని మంత్రి సంతకం కాకుండా ఓఎస్డీతో చెప్పిస్తున్నారని, ఎక్సైజ్ సూపరిటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్లు రెండు, మూడు పోస్టులలో ఇన్‌చార్జీలుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇంచార్జీలకు మేలు చేసేందుకు లక్షలాది రూపాయలు లంచం ఓఎస్డీ తీసుకున్నట్లు అతనిపై ఆరోపణలు వస్తున్నాయని, రాబోయే కొత్త టెండర్లలో డబ్బులు దండుకోవడం కోసమే పదోన్నతులకు అడ్డుతగులుతున్నారని చెప్పారు. కమిషనర్ కార్యాలయంతోపాటు, అన్ని జిల్లాల కార్యాలయాల్లో ఖాళీలు ఉంటే కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం ఏలా అమలు చేస్తుందని ప్రశ్నించారు. సిఎం ఒక్కరోజులోనే ఫైల్ క్లియర్ చేసి పంపిస్తుంటే మంత్రి పేషీలో మాత్రం నెలరోజులు కావస్తున్న ఫైల్స్ క్లియర్ కావడం లేదన్నారు. ఎక్సైజ్ శాఖపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టిని సారించి పదోన్నతులు, బదిలీలు త్వరగా అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బంజారాహిల్‌లోని హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో వ్యాసపూజ,నందోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా వ్యాసపూజ, నందోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : బంజారాహిల్‌లోని హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో ఆదివారం శ్రీ నందోత్సవం జరిగింది. హరేకృష్ణ మూమ్మెంట్ స్థాపకాచార్యులు, విశ్వగురు శ్రీల ప్రభుపాదుల 129వ వ్యాసపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీల ప్రభుపాదుల శిష్యులు మరియు భక్తులు వారికి 1008 రకాల నైవేద్య భోజన పదార్థాలను సమర్పించారు. ఇదే వేడుకలో వ్యాసపూజ 2025 పుస్తకాన్ని హరేకృష్ణ మూమ్మెంట్, హైదరాబాద్ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస ప్రభూజీ ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుపాదుల వారి శిష్యులు,భక్తులు అర్పించిన కృతజ్ఞతా సందేశాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా ప్రసంగించిన సత్యగౌర చంద్రదాస ప్రభూజీ, శ్రీల ప్రభుపాదుల లక్ష్యాలు, ఆశయాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఆధునిక యుగంలో భగవంతుడు శ్రీకృష్ణుడి లీలలను జ్ఞాపకం చేసుకోవడంలో ఉన్న విలువను ప్రస్తావించారు. ప్రభుపాదుల ఆచరణ, బోధనలు నేటికీ కోట్లాది మందికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చివరగా మంగళహారతి నిర్వహించారు.అనంతరం భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.

ప్రసంగిస్తున్న అరుణోదయ విమలక్క

ఉద్యమంగా బహుజన బతుకమ్మ

అరుణోదయ విమలక్క పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి లోని స్థానిక కమ్యూనిటీ హాల్‌లో బహుజన బతుకమ్మ సమాలోచన సమావేశం జరిగింది. ఈ.సమావేశానికి అరుణోదయ విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మీ, కట్టా భగవంత రెడ్డిలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసం అంటే ప్రజలపై యుద్ధమేనంటూ శాంతి స్వావలంబణను చాటుతూ బహుజన బతుకమ్మను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ తీసుకున్న ఈ అంశాన్ని హాజరైన వారు అభినందించారు. తమ తమ గ్రామాల్లో బహుజన బతుకమ్మను నిర్వహించాలని, బతుకమ్మ ఉత్సవం కాదు ఉద్యమంగా కొనసాగిచాలన్నారు. అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడం, ఆదివాసుల హక్కులను కాలరాయడం సరైంది కాదని, ఊరూరా వాడ వాడనా బహుజన బతుకమ్మ బ్యానర్లు వెలిసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు రచయిత ఎనిశెట్టి శంకర్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శుల :ఏపూరి మల్సూర్, పోతుల రమేష్, రాకేష్, సురేష్, రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెల్తురు సదానందం, ఏఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు వై.మల్లేశం, పిడిఎస్‌యు (విజృంభణ) దిలీప్,పిఓడబ్ల్యు (స్త్రీ విముక్తి) నాయకురాలు : లావణ్య, మరియు, జగన్ రెడ్డి, సంతోష్, సాయిరాం, మన్నారపు నాగరాజు, పాలడుగు శ్రీను, మోహన్, జనార్ధన్, రాజు, బుల్లెట్ వెంకన్న, పాల్, రాజేశ్వరి, కల్వకుర్తి రాములు, పోచమల్లు, లలిత, భద్ర, యుగంధర్, నూతన్, పద్మ, శ్రీను, పురుషోత్తం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ఎనిమిదివ తరగతి విద్యార్థి అదృశ్యం



చార్మినార్, ఆగష్టు 17, ప్రభాతవార్త : పాతబస్తీలో ఎనిమిదివ తరగతి విద్యార్థి అదృశ్యమయిన సంఘటన కలకలం రేపింది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి కథనం ప్రకారం.. ఘాన్సీ బజార్ ప్రాంతానికి చెందిన పూనమ్ అగర్వాల్ కుమారుడు రిషి అగ ర్వాల్ (14) చార్‌కమాన్‌లోని అగర్వాల్ హైస్కూల్‌లో ఎనిమిదివ తరగతి చదువు చున్నాడు. కాగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో రిషి అగర్వాల్ ఇంటి నుంచి వెళ్లి పోయాడు. రిషి అగర్వాల్ కోసం కుటుంబ సభ్యులు వెతికిన ఫలితం లేకపోయింది. దీంతో తన కుమారుడు రిషి అగర్వాల్ కనిపించటం లేదంటూ తల్లి పూనమ్ అగర్వాల్ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నూతన అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణను సన్మానించిన గంజి రఘునాద్

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ

మెహిదీపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త : కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఉత్తరపల్లి కృష్ణ నియమితులైనారు. ఈ మేరకు ఆదివారం కార్వాన్ మార్కెండయ భవన్‌లో నిర్వహించిన పద్మశాలి సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా తీరాందాస్ గోపాల్, కోశాధికారిగా పల్లె పాండు, మహిళా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తరపల్లి కృష్ణ, కార్వాన్ పద్మశాలి యువజన సంఘం గంజి రఘునాద్‌లు మాట్లాడుతూ... పద్మశాలీల అభివృద్ధికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యా, వ్యాపారం, రాజకీయంగా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధి చెందిన పద్మశాలీ లు కులంలోని నిరుపేదలకు చేయూతనివ్వాలని కోరారు. అనంతరం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణను యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాద్ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు దోర్నాల ప్రసాద్, దావత్ నర్సింగ్, ముదిగొండ యాదగిరి, చిలువేరు క్రాంతి, మాస శ్రీను, రాజులు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్‌ను అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

బిజెపి జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్

మూసాపేట్, ఆగస్టు 17, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా వివిధ రూపాల్లో పార్టీకి, జిల్లా ప్రజలకు విశేష స్థాయిలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వాంబే కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 17, ప్రభాతవార్త : ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని వాంబే కాలనీలో పగిలిన డ్రెయినేజీ పైప్‌లైన్‌ను వెంటనే మరమ్మతులు చేయించాలని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన కాలనీలో పర్యటించి డ్రెయినేజీ సమస్యను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు ప్రజా పాలన అంటూ ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గద్దెనెక్కాక ప్రజల సమస్యలను పట్టించుకోవటంలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు, నర్సింహా, అరవింద్, మున్నీర్, రవి, స్వామి, సాగర్ రాజు, పాషా, వాజిద్, అద్దుల్లా, వర లక్ష్మి, అస్మ, విఫాష పాష, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా సర్జికల్ హెల్త్‌క్యాంప్ ప్రారంభోత్సవం

నాంపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : హైదరాబాద్ సోమాజిగూడలోని సంస్కృతి రాజ్‌భవన్ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ ఫ్రీ మెగా సర్జికల్ కరెక్షన్ అండ్ హెల్త్ క్యాంప్‌ను ఈరోజు సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రిన్సిపల్ సెక్రటరీ దానాకిషోర్ తదితరులు పాల్గొనున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో డిసేబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్ పిట్టి ట్రస్ట్, డాక్టర్ నారి చారిటబుల్ ట్రస్ట్, రవిహీలియోస్ హాస్పిటల్, వికలాంగుల నెట్‌వర్క్, వికలాంగుల హక్కుల సాధన సమితి, ఎఫ్ఇడి, జనజాగృతి ట్రస్ట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ భీమ్‌రెడ్డి, డిజేబుల్ ట్రస్ట్ సీఈఓ డా. బి.విజయభాస్కర్, డా. కీర్తనయాదవ్, నల్గొండ శ్రీనివాస్, కిరణ్ గుత్తికొండ తదితరులు సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించి తెలిపారు. ఈ శిబిరంలో వికలాంగులకు ఉచిత శస్త్రచికిత్సలు; జనరల్ హెల్త్‌చెకప్; డయాగ్నోస్టిక్ టెస్టులు; కంటి పరీక్షలు– ఉచిత కళ్లజోడు పంపిణీ; క్యాలిపర్స్, వీల్‌ఛైర్స్, ఎలక్ట్రిక్ మోటార్ వాహనాల పంపిణీ ఉంటాయని వారు వివరించారు. వికలాంగులు ఈ ఉచిత వైద్యసేవలు, సహాయక పరికరాలు అందుకోవాలని కోరారు.

ఆర్ఎంపి, పిఎంపి లను ప్రభుత్వాలు గుర్తించాలి

-మాజీ ఎమ్మెల్సీ టిడి.జనార్దన్

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : ఆర్ఎంపి, పిఎంపీలకు జీఓ నెంబర్ 1278 కింద ఉమ్మడి రాష్ట్రంలో కమ్యూనిటీ పారామెడిక్స్ పూర్తి శిక్షణ పొందిన వారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లను ఇవ్వాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మురికివాడల్లో ఆర్.ఎం.పీ, పిఎంపీలు ప్రజల్లో ఎంతో విలువైన వైద్య సేవలదిస్తున్నారని వారు పేర్కొన్నారు. మన హెల్త్ ఇండియా, విజ్ఞానదర్శిని సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతా మురికివాడల్లో వైద్య సేవలపై ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మన హెల్త్ ఇండియా అధినేత, ప్రముఖ పాత్రికేయులు రాజేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, బీహార్ తదితర రాష్ట్రాల నుంచి ఆర్ఎంపీ. పిఎంపీల సంఘాల ప్రతినిధి హాజరుకాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్సీ టిడి.జనార్ధన్, ప్రొఫెసర్ కోదండరాం, విజ్ఞాన దర్శన అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. అనేక రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపిలు ఎంతో విలువైన సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలపై టిజిఎంసి దాడులను నిలిపివేసి వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, శిక్షణ మధ్యలో నిలిచిపోయిన వారికి ఆరు మాసాల శిక్షణ పూర్తి చేసి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ గోవింద్ రావు, గుజారాత్ రాష్ట్ర ప్రతినిధి సీఎర్రావు, బిహార్ రాష్ట్ర ప్రతినిధి హె.పీ సింగ్, వెంకట్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలకు తావివ్వద్దు

మండపాలకు నాణ్యమైన వైరింగ్ వాడండి: ఎసిపి గోపాలకృష్ణమూర్తి

బేగంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త : గణేష్ విగ్రహాల ఏర్పాటుతో పాటు మండపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అని బేగంపేట ఎసిపి గోపాల కృష్ణమూర్తి స్పష్టం చేశారు. ఆదివారం బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని ఫంక్షన్ విల్లాలో గణేష్ నిర్వహించిన నిర్వహకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండపానికీ అనుమతులు తప్పనిసరి అన్నారు. విద్యుత్ కేబుల్ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. తెగిపోయిన వైర్లకు జాయింట్లు వేయకూడదన్నారు. నాణ్యతలేనివి వాడితే షాక్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. బస్తీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, మండపాల వద్ద నిరంతరం నిఘా ఉండాలని సూచించారు. అనుమానిత వస్తువులు, అనుమానిత వ్యక్తుల సంచారాన్ని వెంటనే పోలీసుస్టేషన్‌లో తెలియజేయాలన్నారు. బేగంపేట ఇన్స్పెక్టర్ బి.ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహిచిన ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎసిపి ఇన్స్పెక్టర్లు, 250మంది గణేష్ నిర్వహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి గోపాలకృష్ణమూర్తి

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బేగంపేట ఎసిపి గోపాల కృష్ణమూర్తి అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు. ఫిట్నెస్‌పైన దృష్టి సారించాలన్నారు. యోగా, ధ్యానం వంటి వాటిని యువత అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు శారీరక వ్యాయామం చేయాలన్నారు.

ప్రశాంత వాతావరణలో వినాయక ఉత్సవాలు జరగాలి

బేగంబజార్, ఆగస్టు 17 ప్రభాతవార్త: వినాయక ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి కోరారు. ఈమేరకు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే 46 వార్షిక పూజకు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవినూతల శశిధర్, కార్యదర్శి బుచ్చిరెడ్డి, అలె బాస్కర్, మహిల్‌పాల్‌రెడ్డిలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యనగరంలో నిర్వహించే సామూహిక గణేష్ ఉత్సవాలకు ఈనెల 27వ తేదిన జరిగే వినాయక చవితి పండుగకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు చెప్పారు.

జి.కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేస్తున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

సౌత్‌జోన్ హ్యాండ్ బాల్ క్రీడాకారులకు చేయూత

అఫ్జల్‌గంజ్, ఆగస్టు17 ప్రభాతవార్త: మహిళలు, విద్యుత్‌తో పాటు క్రీడాకారులుగా రాణిస్తూ దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకోవాలి రావాల్సిన అసవరం ఎంతైనా ఉందని న్యూక్లీన్లయర్ మెడిసిన్ టెక్నాలజీస్ట్, ఇండియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వగ్గ కుమారస్వామి కురుమ పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 27 వరకు తమిళనాడులో జరిగే సౌత్‌జోన్ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్ పోటిలో పాల్గొనే క్రీడాకారులకు, టిషర్టులు, ప్రయాణి చార్జీలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఎంతో ఒత్తిడి కలిగి ఉన్నప్పటికి, ఆత్మస్థైర్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. ఈ దిశగా హ్యాండ్ బాల్ క్రీడాకారులు, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ క్రీడా కోచ్ రమాకాంత్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కోచ్ రమాకాంత్

లక్ష్య సాధనలో జయాపజయాలను పట్టించుకోవద్దు

గన్‌ఫౌండ్రి, ఆగస్టు 17ప్రభాతవార్త: అబిడ్స్ ఇస్కాన్ మందిరంలో రెండవ రోజు ఆదివారం శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వరద కృష్ణదాస్ మాట్లాడుతూ ఆరు నూరైనా, నూరు ఆరైనా సంకల్పించిన కార్యం చేసితీరితేనే నిష్ట ఏర్పడుతుందన్నారు. లక్ష్య సాధనలో జయాపజయాలను పట్టించుకోకుండా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శంబుదాస్‌లతోపాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

మాట్లాడుతున్న ఆలయ కమిటీ అధ్యక్షులు వరద కృష్ణదాస్

ఓడినా స్థానిక సమస్యలపై పోరాడుతున్నా

గోషామహల్, ఆగస్టు17 ప్రభాతవార్త: మాజీ మంత్రి,బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్లకుంట్ల తారక రామారావును గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ నందినగర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చేస్తున్న కృషి గురించి కెటిఆర్‌కు వివరించారు. కార్పొరేటర్‌గా ఓటమి చెందినప్పటికి నిరాశ చెందకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యలను తెలుసుకుని ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం దిశగా కృషి చేయాల్సిన అవసరం భాద్యత ఎంతైనా ఉందన్నారు.

బిసి సమాజాన్ని మరింతగా ఐక్యం చేయాలి

నిజాంపేట్, ఆగస్టు 17, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిసి కోర్ కమిటీ ముఖ్య నాయకుల 7వ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు లింగాల గంగాధర్, సీనియర్ నాయకులూ సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ యాదవ్ (సూపర్), నర్సింహా యాదవ్, దుర్గా ప్రసాద్, బొండాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల గురించి మాట్లాడవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పండిందని, ఇది రాష్ట్రంలో ఉన్న రెండు కోట్ల ఇరువై లక్షల మంది బిసిలు సాధించిన మొదటి విజయమని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీసీ సమాజాన్ని ఐక్యం చెయ్యటంలో మరింత బలంగా ముందుకు వెళ్లాలని కమిటీ సభ్యులందరు నిర్ణయించటం జరిగింది. ఈ సమావేశం తీసుకొన్న ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను అన్ని డివిజన్లలో వేగవంతం చెయడం. సభ్యత్వంతో పాటు నాయకత్వ భాద్యతలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్న వివిధ డివిజన్లకు చెందిన బీసీ సభ్యులకు తదుపరి సమావేశంలో భాద్యతలు, ప్రమాణ స్వీకారం. కాంగ్రెస్ పార్టీలో ఎంఎన్‌సి పరిధిలో పక్క ప్రణాళిక ప్రకారం జరుగుతున్న కొన్ని సంఘటనలకు సంభందించి హనుమంత్‌రెడ్డితో చర్చించి తదుపరి కార్యాచరణ సిద్ధం చెయ్యటం గురించి నిర్ణయాలు తీసుకున్నారు.

తెలంగాణ బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్

జీడిమెట్ల, ఆగస్టు 17, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దోరల అరాచకాలను, మొగులాయి దౌర్జన్యలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని కొనియాడారు. రాజకీయ, సామాజిక సమానత్వం, కుల, మతాల వివక్ష లేకుండా సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని అన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవనికి, ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ మహారాజ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం మాధన్ గౌడ్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం అధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్

పాల్గొన్న ప్రేమ కుమార్ దంపతులు

సందడిగా హ్యాండ్లూమ్ శారీ వాక్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 17, ప్రభాతవార్త : హలో హైదరాబాద్ స్పోర్ట్స్, ఈవెంట్స్ కమిటి లక్ష్మి ఆధ్వర్యంలో 3కె హ్యాండ్లూమ్ శారీ వాక్ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ దంపతులు పాల్గొన్నారు. కూకట్‌పల్లిలోని జెఎన్‌టియు వద్ద ప్రారంభమై ఫోరం మాల్ వరకు ఘనంగా హ్యాండ్లూమ్ శారీ వాక్ నిర్వహించారు. మన దేశ హస్తకళల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రేమ కుమార్ పాల్గొని హస్తకళాకారుల కష్టాలు గుర్తించి వారిని ఆదరించాల్సిన అవసరాన్ని వివరించారు. చేనేత వస్త్రాలు మన సంప్రదాయం, సంస్కృతి, గౌరవానికి ప్రతీకలు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ప్రోత్సహిస్తేనే స్థానిక కార్మికులకు ఉపాధి లభిస్తుందనీ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అందరూ సంప్రదాయ శారీలతో నడిచి చేనేత వస్త్రాల అందాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ప్రేమ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజయ్‌గుప్తా, రవితేజరెడ్డి, సంజయ్‌రెడ్డి, గోపాల్ తదితర సభ్యులు

ఘనంగా గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్

నాంపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : మహాత్మగాంధీ ఆశయాలు, గాంధేయవాదాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల స్వర్ణోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏడాదిపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలలో వివిధచోట్ల మహాత్మగాంధీ విగ్రహాల ప్రదర్శన, గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సులు, స్వదేశీమేళా వంటి పలు సమాజ జాగృత, సామాజిక స్పృహ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సంస్థల అధ్యక్షుడు జి.రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు సంస్థల కార్యాలయంలో వారు ఇతర సభ్యులతో కలిసి సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ స్వర్ణోత్సవాల్లో భాగంగా అక్టోబరు 10నుండి 13వరకు నాలుగురోజులపాటు హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం వేదికగా మహాత్మగాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులు, స్వదేశీమేళ తలపెట్టినట్లు, నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో లక్ష మహాత్మగాంధీ విగ్రహాలను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటా గాంధీ ప్రతిమలు, ప్రతీ హృదయం శాంతి తదితర బృహత్తర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్వదేశీమేళాలో సేంద్రియ సాగుపద్ధతులు, కుటీర గ్రామీణ పరిశ్రమలు, కులవృత్తుల చేయూత వంటి గాంధీజీ తదితర ఆశయాలపట్ల ప్రజల్లో అవగాహన పెంచేదిశగా ప్రయత్నిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు ప్రభాకర్, సంజయ్‌గుప్తా, సంజయ్‌రెడ్డి, రవితేజరెడ్డి, రాజకుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పదలాలిత్య భావసౌందర్యం లలితసంగీతం

ఖజానా శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర

నాంపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త : ఎంతో శ్రావ్యం సుమధురమైన లలితసంగీతానికి పదలాలిత్యం, భావ సౌందర్యం ఆభరణాలవంటివని తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర్ అన్నారు. నవ్యనాటకసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలోని డా. రావిచెట్టురంగారావు కళావేదికలో సమితి నిర్వహించిన 26వ లలితసంగీత పోటీలను ముఖ్యఅతిథిగా ఆమె గౌరవ అతిథులు బి.వినోద్‌బాబు, డా. నండూరి విద్యారణ్యస్వామి, వేమరాజు విజయకుమార్, సుధారాణి, నిష్టల సుధామాల, సత్యవాణి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. దేవుపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, బాలాంత్రపు రజనీకాంతరావు, పాలగుమ్మి విశ్వనాథం, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, మచాల జగన్నాథరావు తదితరులు తమ రచనలతో లలితసంగీతాన్ని సుసంపన్నం చేశారని గుర్తుచేశారు. సంస్థ అధ్యక్షుడు విజయకుమార్ సభకు స్వాగతం పలుకగా వినోద్‌బాబు నాటకసమితి ప్రతీసంవత్సరం ఈ పోటీలను నిర్వహిస్తూ అనేకమంది యువకళాకారులను ప్రోత్సహించడం శ్లాఘనీయమని అన్నారు. ఈ పోటీల్లో సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో 60మందికిపైగా కళాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం విశేషం.

తెలంగాణలో టిడిపిని పునర్నిర్మించాలి

నిజాంపేట్, ఆగస్టు 17, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగేష్ ముదిరాజ్ కలిసారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కలిసి పలు విషయాలమీద చర్చించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పటిష్టత మీద, తెలంగాణకు నూతన అధ్యక్షుడుని నియమించటంతో పాటు పార్టీని తెలంగాణాలో పునర్నిర్మించాలని ముఖ్య మంత్రిని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అన్ని పదవులు భర్తీ చేయాలని నగేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. త్వరలో మీరు శుభవార్త వింటారు అని బాబు హామీ ఇచ్చినట్లు నాగేశ్ ముదిరాజ్ తెలిపారు. 25 సంవత్సరాలుగా తెలుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడుగా పార్టీ ప్రతిష్మకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న నేత అని నాగేష్ ముదిరాజ్‌ను చంద్రబాబు నాయుడు అభినందించినట్లు నాగేష్ తెలిపాడు.

ఎపి సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాగేశ్ ముదిరాజ్

హెడ్డింగ్:రహదారి వెడల్పు పనులు చేపట్టాలి.

ఫోటోరైటప్:ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి జనప్రియ అపార్టుమెంటు వరకు రోడ్డు వెడల్పు పనుల కోసం వివరాలను అడిగి తెలుసుకుంటున్న తెలంగాణ పాడి అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు గుత్తా అమిత్‌రెడ్డి, చైర్మన్ వెంకటరామ్‌రెడ్డి.

ఫైల్‌నేమ్,ఏఏమ్‌పిపి 2

యూసుఫ్‌గూడ, ఆగష్టు 17, ప్రభాతవార్త : ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఎర్రగడ్డ ప్రధాన రహదారి నుంచి జనప్రియ అపార్టుమెంట్ల వరకు రహదారి వెడల్పు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. నిత్యం వందలాది వాహనాలు ఇదే రహదారి గుండా మోతీనగర్ మీదుగా హైటెక్‌సిటికి వెళ్తుంటారు. ఈ రహదారి వెడల్ప

నాటిన మొక్కలను సంరక్షించాలి:చింతల

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్ యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సహదేవ్‌సింగ్‌నగర్‌లో స్వచదనం, పచ్చదనం సందర్భంగా అమ్మ పేరుతో ఆదివారం చింతల సురేందర్‌యాదవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను అమ్మ పేరిట ఒక మొక్క నాటాను, మీరు కూడా మీ అమ్మకి గుర్తుగా ఒక మొక్కను నాటాలని సూచించారు. ఈ సృష్టిలో సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, నీరు అని అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు నాటాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య త్వరలో పరిష్కారం

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మధురపురి కాలనీలో డ్రైనేజ్ సమస్య త్వరలో పరిష్కారం అయ్యే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డి అన్నారం డివిజన్ పరిధి మధురపురికాలనీ రోడ్‌నెంబర్ 2 వద్ద ఇటీవల నిర్మాణంలో ఉన్న సీసీరోడ్ వద్ద డ్రైనేజీ పైప్‌లైన్ తరచూ నిండిపోయి రోడ్ల పైకి మురుగనీరు ఉప్పొంగిపోతున్న నేపథ్యంలో కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి జలమండలి అధికారులతో కలిసి ఆదివారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. కాలనీలో కమర్షియల్ షాప్స్, బాయ్స్ మరియు లేడీస్ హాస్టల్స్ ఎక్కువగా ఉండడం వలన జనాభా పెరిగి డ్రైనేజీ పైప్‌లైన్ సరిపోక తరచూ ఓవర్‌ఫ్లో సమస్యలు వస్తున్నాయని స్థానికులు, వ్యాపారులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. దుర్వాసనతో పాటు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రతిరోజూ వేలాదిమంది ప్రజలు ఈరోడ్డుపై షాపింగ్ కోసం వస్తారని డ్రైనేజీ సమస్య త్వరగా పరిష్కరించాలని కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ మధురపురికాలనీలో హాస్టల్స్, కమర్షియల్ షాప్స్ అధికంగా ఉండడం వలన డ్రైనేజీ పైప్‌లైన్ సామర్థ్యం సరిపోక తరచూ ఇలాంటి సమస్య వస్తుందని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, సిబ్బంది, మధురపురికాలనీ వాసులు, స్థానిక వ్యాపారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిద్రమత్తు వీడాలి

ఎల్.బి.నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: అధికారులు నిద్రమత్తు వేడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ మధురపురి కాలనీ వర్తకుల కోరిక మేరకు మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆదివారం ఆ ప్రాంతాన్ని పర్యటించారు. గల్లీలో దాదాపు 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం రోడ్డు తొవ్వారని, పనులు ముందుకు సాగకపోవడం వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. తవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, సమస్య పరిష్కరించాలని కోరారు. ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్థానిక జలమండలి, జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, రవిచారి, కె.సుధీర్‌గౌడ్, వీక్కీ, ప్రదీప్, విజయ, సాయినాథ్, సాయి కిరణ్, లక్ష్మణ్, కృష్ణ, వర్షిత్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్న కెఎల్ఆర్

భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం పెరగాలి

సరూర్‌నగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త: భవిష్యత్ ఉద్యోగ, ఉపాధి అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులకు స్కిల్స్‌ను పెంపొందింపజేయాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. మీర్‌పేట్ నందిహిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు స్కిల్స్‌పై శిక్షణ అవసరమనీ దీనిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని అన్నారు. స్కిల్స్ ఉన్న వారికి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దా పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిష్టియన్ శ్మశానవాటిక భూములను క్రైస్తవ సొసైటీలకు అప్పగించాలి

సరూర్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న రంగారెడ్డి జిల్లా పరిధి కిందకు వచ్చే ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, కొత్తూరు మండలాల్లో క్రైస్తవ స్మశానవాటికల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019, 2020 సంవత్సరాల్లో కేటాయించిన మొత్తం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రైస్తవ సొసైటీలకు అప్పగించాలని ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘం సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జెరూసలేం మత్తయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బాలాపూర్ శివాజీ చౌక్ వద్దనున్న యాలాల బాల్‌రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవ సమాజం కోసం గత ప్రభుత్వం ఇబ్రహీంపట్నం ఖల్సా గ్రామంలో 5 ఎకరాలు, మహేశ్వరం గంగారంలో 10 ఎకరాలు, ఫరూఖ్‌నగర్ చౌలపల్లి గ్రామంలో 3 ఎకరాలు, కొత్తూరు కొడిచర్ల గ్రామంలో 2 ఎకరాలు క్రిష్టియన్ స్మశానవాటికల కోసం కేటాయించిందని వివరించారు. అయితే అప్పట్లో స్మశానవాటికల ఏర్పాటు, నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేయకపోవడంతో సదరు భూములను వినియోగించుకోలేకపోవడం జరిగిందని ఆయన వెల్లడించారు. కాగా కోవిడ్-19 సమయంలో క్రైస్తవ మృతదేహాల అంత్యక్రియల కోసం అత్యవసర స్థితిలో బాలాపూర్ మండలంలోని కుర్మల్‌గూడలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తాత్కాలికంగా కేటాయించారని ఆయన గుర్తు చేశారు.

కాలనీల డ్రైనేజీ సమస్యలు పరిష్కారం

సరూర్‌నగర్, ఆగస్టు 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 5, 26 డివిజన్లలోని వినాయక హిల్స్, మధురానగర్, న్యూ మధురానగర్, శ్రీహిల్స్ కాలనీల డ్రైనేజీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఆయా కాలనీల్లో జరుగుతున్న డ్రైనేజీ పనులకు స్థానిక కాలనీ సంక్షేమ సంఘాలతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ సరస్వతి, డిఇఇ వెంకన్న తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షుడు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

మనసుకు హాయినిచ్చేవి కళలే

-సెట్నెల్ సిఈవో నాగేశ్వరరావు

చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త: మనిషికి ఆనందాన్ని ఆహ్లాదాన్ని అనుభూతిని కలిగించేవి కళలని సెట్నెల్ సీ.ఇ.ఓ. ఎ.నాగేశ్వరరావు, మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ శనివారం సంస్థ 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరిం చుకొని మురళీమోహన్ రాజు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రతిభామూర్తులకు స్ఫూర్తి అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. స్ఫూర్తి అవార్డు గ్రహీతలు డాక్టర్ తెనాలి శ్రీహరి, మండవరాజు మల్లేశం, డాక్టర్ ఆమంచ అంజయ్య,సరస్వతి పద్మజ, మీసాల వజ్రమ్మ, దారా ప్రభావతి, బి.రాజేశ్వరి, నాగిరెడ్డి విజయనిర్మల, షేక్ గులాం హుస్సేన్, మరికంటి గోపాలకృష్ణ, డాక్టర్ ఎమ్.ఎస్.కె.షా, భూమన శ్రీశైల, డాక్టర్ రాచపాలెం రఘు, డాక్టర్ చీదరాల చెన్నయ్య, డాక్టర్ పి.ముత్తు, డాక్టర్ పి.వి.కిషోర్ కుమార్ యాదవ్, కేతా సుధాకర్ రెడ్డి, మరుపూరు రమేష్ లను శాలువా, మొమెంటో, మెడల్, దండ, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది రమణయ్య, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పేరూరి ప్రదీప్, సామాజిక వేత్త ఎస్.ఎస్.యాదవ్, ఎల్.ఎమ్.షోరూం అధినేత బి.మురళీ కృష్ణ, షేక్ రియాజ్ బాషా, ఎన్.బలరామయ్య నాయుడు, సమాజ సేవకులు కల్లగుంట శ్రీకాంత్, డాక్టర్ గుర్రంకొండ సర్దార్, అందే శ్రీనివాసులు, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, టి.వెంకటేశ్వర్లు, రవి గోగులపల్లి, దశయ్య, ఎన్.సత్యనారాయణ రావు, నృత్య గురువు జోష్న, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ రంగాలకు చెందిన కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

వికలాంగులకు చేయూతనివ్వకపోతే తిరుగుబాటు తప్పదు

చిక్కడపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త: వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్‌పిఎస్), చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి(సిహెచ్‌పిఎస్) రాంనగర్ డివిజన్ స్థాయి సమావేశం శనివారం బాగ్‌లింగంపల్లి పాలమూరు బస్తీలో ఎంఎస్‌పి రాంనగర్ డివిజన్ ఇంచార్జ్ ముచ్చనపల్లి రాములు మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 9న చలో పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించతలపెట్టిన వికలాంగుల చేయూత పెన్షన్ దారుల "మహా గర్జన" సభను విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఇంజం వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారులకు రూ.2వేల నుంచి రూ.4వేలు, వికలాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేల వరకు, కండరాల క్షీ ణించిన వారికి రూ.15వేలకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాష్ట్రంలో ఉన్న 45 లక్షల ఆసరా పెన్షన్ దారులు ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యడం తథ్యం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు జన్ పాల్ మహేష్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పి ముషీరాబాద్ నియోజవర్గం కోఆర్డినేటర్ అమ్ముగూడెం దశరథ్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నియోజవర్గం నాయకులు బండ మీది నరసింహరాజు మాదిగ, సీనియర్ నేతలు ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ, మల్లయ్య మాదిగ, విహెచ్‌పిఎస్ డివిజన్ కన్వీనర్ నాగేష్, అనంతమ్మ, యాదమ్మ, పద్మ, సిహెచ్‌పిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు

ప్రసంగిస్తున్న ఎంఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి

ఆచార్య వినోబా భావే ఆశయాలు సాధించాలి

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా 44 లక్షల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచి ఆర్థిక అసమానతలను తొలగించడానికి కృషిచేసిన గొప్ప వ్యక్తి ఆచార్య వినోబా భావే అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వవైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా భూదానోద్యమ పితామహుడు, భారతరత్న ఆచార్య వినోభాభావే సంస్మరణ సభ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో 12 సంవత్సరాల పాటు 84వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 44 లక్షల ఎకరాలు భూమిని వినోబా భావే సేకరించారని కొనియాడారు. అందులో తెలుగు రాష్ట్రాల్లోనే లక్ష ఎకరాల భూమి సేకరించారని అన్నారు. వినోబా భావే అహింసా, ప్రేమ, త్యాగం అనే సర్వోదయ సిద్ధాంతాల వల్ల శాంతిస్థాపన జరుగుతుందని ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. వినోబా భావే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జయసూర్య, గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, గానసభ కమిటీ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వవైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

విద్యార్థులు సేవా దృక్పథాన్ని కలిగిఉండాలి

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్

నిజాంపేట్, ఆగస్టు 17, ప్రభాతవార్త : విద్య అనేది కేవలం డిగ్రీ పొందడానికే పరిమితం కాకుండా, ఆలోచన విధానం, సమాజానికి సేవ చేయగల దృక్పథాన్ని కలిగిఉండాలన్నారు. పట్టభద్రత అంతిమ గమ్యంకాదు, ఇది కొత్త ప్రయాణానికి ఆరంభం అని, ఎక్కడ ఉన్నా ఏ పనిలో ఉన్నా విలువలు, నైతికతలు ఎప్పటికీ తగ్గకూడదని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టరెడ్డి అన్నారు. ఆదివారం బివిఆర్ఐటీ హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్ లో 10వ పట్టభద్రుల వేడుకలు ఆదివారం వైభంగా నిర్వహించారు. మొత్తం 573మంది విద్యార్థినులు పట్టభద్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టరెడ్డి, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి. విష్ణురాజు, వేదిక్ రిక్రూట్మెంట్, స్ట్రాటజీ ట్రైనింగ్ డైరెక్టర్ డా.బి.రవీంద్రబాబు, కళాశాల ప్రిన్సిపల్ డా.కె.వి.ఎన్.సునీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక అవకాశం మీ జీవితాన్ని మార్చలేకపోయినా, ఆ అవకాశాన్ని మీరు ఎలా వినియోగించుకుంటారో అది మాత్రం జీవితాన్ని మారుస్తుందన్నారు.

వృత్తిజీవితం, వ్యక్తిగత జీవితంలో సమతుల్యం సాధించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇప్పటి ప్రపంచం వేగంగా మారుతోంది. నేర్చుకోవడం ఎప్పుడూ ఆగకూడదు. పట్టా పొందిన తర్వాత కూడా నిరంతర విద్య కొనసాగాలి. భవిష్యత్తులో మీ కెరీర్‌ను ముందుకు నడిపేది మీ జ్ఞానపిపాస, క్రమశిక్షణ అని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ఆయన ఉద్యోగ మార్కెట్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు కూడా అవసరమని సూచించారు.

విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న దృశ్యం

మనపండుగలు భారతీయ సంస్కృతికి నిదర్శనాలు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

రవీంద్రభారతి, ఆగస్టు 17 ప్రభాతవార్త : మన పండుగలు భారతీయ సంస్కృతికి నిదర్శనాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన శ్రావణమాస సుమనోహరాలు కదంబ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ట్రస్టు ద్వారా సంధ్యారాణి చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు, కళలు కళాకారుల ప్రోత్సాహం హర్షదాయకమని అభినందించారు. ప్రముఖ నటుడు సుమన్ మాట్లాడుతూ లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షతన జరిగిన విచ్చేసిన రాంచందరరావు విశిష్ట అతిథులు ప్రముఖ నటుడు సుమన్ తల్వార్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి తదితరులతో జ్యోతి ప్రకాసనంచేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిన్నారి కళాకారులు ప్రజ్ఞ, భారతి, కళ్యాణి, రాము, వెంకటేష్, హర్షిణి, పద్మావతి తదితరులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను మైమరపించాయని సుమన్ శుభాశీస్సులందజేశారు. అనంతరం పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహనకృష్ణ, పద్మజ, విశ్వాస్, శ్రీవాణి, రత్నమాల, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారగ్రహీతలతో సుమన్, లక్ష్మీనారాయణ, సంధ్యారాణి, పద్మజ తదితర అతిథులు

ఓటర్ అధికార్ యాత్రకు సంఘీభావం

చార్మినార్,ఆగస్టు 25 ప్రభాతవార్త : బిహార్‌లో ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు సంఘీభావంగా ఆదివారం రాత్రి చార్మినార్ వద్ద పాత బస్తీ కాంగ్రెస్ నాయకులు కొవ్వొతుల ర్యాలీని నిర్వహించారు.చార్మినార్ నుంచి గుల్జారాహౌస్ వరకు ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వలీ ఉల్లా షరీఫ్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా ఫరీఫ్,మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్, యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి కె.రవిరాజ్,చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇంఛార్జి బోయ నరేష్‌తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా లాల్‌దర్వాజ చౌరస్తా వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎంపి రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు.పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద ర్యాలీలో పాల్గొన్న వలీ ఉల్లా షరీఫ్

శతాధిక చిత్ర నిర్మాత రామ సత్యనారాయణకు 'మూవీ మహారాజ్' బిరుదు ప్రదానం చేసిన దృశ్యం

నిర్మాత రామ సత్యనారాయణకు 'మూవీ మహారాజ్' బిరుదు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: శతాధిక చిత్రనిర్మాత తమ్మలపల్లి రామసత్యనారాయణ అభినందనీయులు అని చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అంబిక కృష్ణ అన్నారు.ఆదివారం రికార్డుల సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణకు అభినందించి 'మూవీ మహారాజ్' బిరుదు అందించే కార్యక్రమం సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సంఘం, వంశీ ఇంటర్నేషనల్, ఫాస్ ఫిలిం సొసైటీ, ఇటిక్లా, హర్‌ఆర్ట్ గ్యాలరీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ అధినేతలు 'సంస్కృతిరత్న' డాక్టర్ కె.ధర్మారావు, 'శిరోమణి' డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ హీరో సుమన్‌లు పాల్గొన్నారు.ఒకే రోజున 15 చిత్రాలకు 15 దర్శకులతో క్లాప్ కొట్టించి నిర్మాణ ప్రారంభించి, 9 ప్రపంచ రికార్డుల గుర్తింపు పొందడం సంతోషంగా ఉందని వక్తలు కీర్తించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అత్తాపూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని కనక తీగల ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో 2002-2003 బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాలు తర్వాత కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరూ యోగ క్షేమాలు తెలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోరని మహేష్, ఈరంకి విక్రమ్ గౌడ్, సతీష్ కుమార్, కాందాల శ్రీ కాంత్ రెడ్డి,సద్ది భాను రెడ్డి, ఎడ్ల వినేష్ కుమార్, కాందాల కుశల్ నెడ్డి,ప్రతిభ శ్వేత (శ్రావణి),అర్చన, భాను ప్రసాద్, వివేక్, బాలాజి నటరాజ్, జహీర్, వివేక్, హరిసాయి, బాలాజి, సాల్మన్ రాజ్,సాల్మన్,వినయ్ బాబు,రాజీవ్ రంజాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతర పోరాటమే లక్ష్యం

- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

నార్సింగి, ఆగస్టు 17 ప్రభాతవార్త : దశాబ్దాల నుంచి కార్మికుల శ్రేయస్సు కోసం పోరాటాలు చేసే ఏకైక సంఘం సిఐటియు అని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆదివారం ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జాజుల రుద్రకుమార్ నాయకత్వంలో 80.మంది ఏఐటియుసి నాయకులు, కార్మికులు సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా చంద్రమోహన్, రుద్రకుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ వాహనదారులపై రవాణాశాఖ, ట్రాఫిక్ అధికారులు వేధింపులు ఆపాలని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాక ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చూపిన విధంగా ఆటో డ్రైవర్లకు రూ.13.వేల భృతిని అందించాలని, రూ.10.లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించానలి, ఓలా,ఊబర్‌ల స్థానంలో టియు యాప్‌ను తీసుకు వచ్చి రవాణా శాఖ కార్మికులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాగేష్‌గౌడ్, సిఐటియు నాయకులు అశోక్, శ్రీనివాస్, పద్మారావ్, లక్ష్మణ్, రమేష్, అనంతరావు, దయాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మన గుండె భద్రమేనా

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడినప్పుడు కూడా గుండె ఆకస్మాత్తుగా ఆగిపోతుంది. గుండెకు ప్రధానంగా మూడు ధమనుల ద్వారా రక్తసరఫరా జరుగుతుంది. వీటిలో ఏ రక్తనాళం మూసుకుపోయినా గుండె కండరాలకు అందాల్సిన రక్తం అందక గుండెపోటు వస్తుంది. ఇలాంటప్పుడు సమయానికి హాస్పిటలకు తీసుకెళ్తే బాధితులను బతికించేందుకు అవకాశముంటుంది. కార్డియాక్ అరెస్ట్ జరిగిన తర్వాత హాస్పిటల్ కు తీసుకెళ్లడం కన్నా.. తక్షణమే సీపీఆర్ ప్రక్రియ చేపట్టడం ముఖ్యం.

ఈ తరహా హఠాన్మరణాలను నివారించవచ్చని వైద్యులు అంటున్నారు. ఇందుకు అందాల్సిన మొదటి పారామెడిక్ సహాయం కార్డియో పల్మనరీ రీససియేషన్(సీపీఆర్). సిపిఆర్ అంటే మొదట్లో చాలామందికి అవగాహన ఉండేది కాదు. కానీ ఇటీవల సినిమాలూ, కొన్ని సంఘటనల్లో సిపిఆర్ తెలిసిన వ్యక్తులు బాధితుల ఛాతీపై రెండు అరచేతుల వేళ్లని ఒకదాని పక్కన మరొకటి ఉంచి ఛ

వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

వీరభద్రస్వామిని దర్శించుకున్న భక్తులు

గుమ్మడిదల ఆగస్టు 17 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం(బొంతపల్లి) వార్డులో కొలువై ఉన్న వీరభద్రస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ ఆదివారం కావడం వల్ల భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అలాగే భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. దేవస్థాన చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్, దేవస్థాన పర్యవేక్షకులు సోమయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పాలకమండలి దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు.

చీకూర్తిని సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

-రైతులతో కలిసి పంటలను, వాగుల పరిశీలన

చీకూర్తిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఆగస్టు 17, ప్రభాతవార్త: నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు, రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మండలపరిధిలోని చీకూర్తి గ్రామాన్ని సందర్శించి రైతులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి నీట మునిగిన పంటలను, పొంగుతున్న వాగులు, వంకలను పరిశీలించారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను, పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు ఎల్‌చల్ నర్సింహారెడ్డి, నాయకులు, మాజీ సర్పంచ్‌లు, రైతులు ఎంఆర్ ప్రవీణ్‌కుమార్, భూమారెడ్డి, ఉమేష్, మహన్‌రెడ్డి, కిష్టరెడ్డి, అశోక్‌పాటిల్, నజీర్‌ఖాన్, యాశీన్ పాల్గొన్నారు.

24 జోగిపేటకు మందకృష్ణ రాక

మాట్లాడుతున్న నాయకులు

అల్లాదుర్గం, ఆగస్టు 17, ప్రభాతవార్త: ఈ నెల 24న జోగిపేటలో పెన్షన్ పెంపుపై నిర్వహిస్తున్న సభకు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ హాజరవుతున్నట్లు సమన్వయ కమిటీ సభ్యులు, జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, మాజీ జడ్పీటిసి సభ్యులు అర్జునయ్య తెలిపారు. ఆదివారం అల్లాదుర్గంలో వారు మాట్లాడుతూ సెప్టెంబరు 9న హైదరాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగసభకు సన్నాహకంగా అందోల్ నియోజకవర్గంలో ఈ నెల 24న సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీల మేరకు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్‌లు పెంచాల్సి ఉండగా అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా హామీలను అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్‌లు పెంచేలా ప్రభుత్వంతో తేల్చుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏర్పుల కృష్ణ, సంటేనోళ్ల సంజీవయ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకులు ఎర్రోళ్ల పోచయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్ సంతోష్, మాజీ ఎంపిటిసి సభ్యులు లింగయ్య, ప్రశాంత్, నాయకులు నక్క సూర్యకుమార్, జలగల రవి, జలగల అశోక్, నడిపోల్ల శివ, యాదయ్య, మాణిక్యం, ఇటిక్యాల క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య యూత్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ఆర్యవైశ్య యూత్ కమిటీ సభ్యులు

పెద్దశంకరంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త : పెద్దశంకరంపేటలో ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం యూత్ కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కైల సంగమేశ్వర్, కోశాధికారిగా బొడ్ల ఆనంద్ కుమార్లతో పాటు ఉపాధ్యక్షులుగా దాదిగారి సురేష్, పబ్బ మణికిరన్, కార్యదర్శులుగా కందుకూరి శ్రీకాంత్, ప్రమోద్, సహాయ కోశాధికారులుగా బిల్లకంటి వంశీ, కందుకూరి అయ్యప్ప. పీఆర్వోలుగా దాదిగారి వినీత్, పురం కిశోర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

నర్సాపూర్ ఆగస్టు 17, ప్రభాతవార్త: నేడు(సోమవారం) నర్సాపూర్ పట్టణంలో అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు, బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ సంగారెడ్డి రోడ్డులో గల ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతి వేడుకల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా గౌడ నాయకులు, కుల సంఘాల పెద్దలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ కోరారు.

జెఎసి ఆధ్వర్యంలో నేడు బైక్ ర్యాలీ

చేర్యాల, ఆగస్టు 17,ప్రభాతవార్త : చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ నేడు(సోమవారం) చేర్యాలలో బైక్ ర్యాలీ నిర్వహించబోతున్నట్లు జేఏసి చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు తెలిపారు. అందుకు వాణిజ్య,వ్యాపార,కుల సంఘాలతో పాటు నాలుగు మండలాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కరవు

శిథిలావస్థలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు... నిరుపయోగంగా కొన్ని భవనాలు.. ఇబ్బందుల్లో అధికారులు, ఉద్యోగులు

నర్సాపూర్ ఆగస్టు 17, ప్రభాతవార్త: పట్టణంలో ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అధికారులు, సిబ్బంది, ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. నర్సాపూర్‌లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకోగా అధికారులు భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్నారు అదేవిధంగా మరికొన్ని భవనాలను నూతనంగా నిర్మించినా నిరుపయోగంగా ఉండగా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నర్సాపూర్ డివిజన్ కేంద్రంగా ఏర్పడగా రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి పక్కా భవనం లేక పశుసంవర్ధక శాఖ భవనంలో కొనసాగిస్తున్నారు. ఈ భవనం సరిపోకపోవడంతో గత ఎన్నికల సమయంలో అధికారులు గదుల కొరతతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దస్తావేజులు రికార్డులు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్, త్రిబుల్ ఆర్ రోడ్డునిర్మాణాలకు భూసేకరణ నిమిత్తం ప్రజలు ఈ కార్యాలయానికి అనేక అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. అంతేగాక నర్సాపూర్ పట్టణంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోగా నూతన ఎక్సైజ్ శాఖ భవన నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరైనా వివిధ కారణాలవల్ల నిలిచిపోగా అద్దె భవనం దొరకక నీటి పారుదల శాఖ అతిథి గృహం(ఐ బి)లో కొనసాగిస్తున్నారు. ఈ భవనంలో చిన్నగదులు ఉండడంతో ఒకగది ఎక్సైజ్ సీఐకి కేటాయించగా మరొక గది ఎక్సైజ్ ఎస్ఐలకు సిబ్బందికి కేటాయించారు. దీంతో ఈ శాఖలకు సంబంధించిన రికార్డులు దస్తావేజులు ఉంచడానికి అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా మండల

నీటిపారుదల శాఖ అతిథి గృహంలో నిర్వహిస్తున్న మండల రెవెన్యు కార్యాలయం దృశ్యం

రెవెన్యూ కార్యాలయం సైతం నీటిపారుదల శాఖ అతిథిగృహంలోనే నిర్వహిస్తున్నారు. పాత మండల రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోగా పూర్తిగా తొలగించారు. దీంతో నూతనంగా మండల రెవెన్యూ కార్యాలయం భవన నిర్మాణానికి రూ. 70 లక్షల మంజూరయ్యాయి. ఈనిధులతో భవన నిర్మాణం పనులు ప్రారంభమై పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయింది. అయితే పాత కార్యాలయ భవన స్థలంలో సమీకృత మార్కెట్ భవన నిర్మాణానికి మున్సిపల్ శాఖ నిర్వహించింది. ఈ మార్కెట్ భవన నిర్మాణం నాలుగు కోట్లతో నిర్మించనుండగా అసంపూర్తిగా మిగిలిపోయింది. అంతేగాక జూనియర్ సివిల్‌కోర్టు భవనం శిథిలావస్థకు చేరి కూలిపోయింది. దీంతో ఈ కోర్టును ఐసిడిఎస్ భవనంలో నిర్వహిస్తున్నారు. జూనియర్ సివిల్ కోర్టు భవనంతో పాటు డిఎల్‌పిఓ, వ్యవసాయ శాఖ, సహాయ కార్మికశాఖ తదితర కార్యాలయాలకు పక్క భవనాలు లేక అధికారులతో పాటు సిబ్బంది ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. నీటిపారుదల శాఖ అతిథి గృహం గుట్ట పైన ఉండగా ఈ అతిథి గృహంలో ఎక్సైజ్ శాఖ, మండల రెవెన్యూ శాఖల కార్యాలయాలు నిర్వహిస్తుండటంతో ప్రజలు గుట్ట పైన ఉండడంతో అనేక అవస్థలు పడుతు గుట్ట పైకి వెళుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాల నిర్మాణాలను చేపట్టి అధికారులకు ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు

సెల్‌టవర్ ఏర్పాటు విరమించుకోవాలి

కెఎస్ఆర్ కాలనీలో కాలనీ కాలనీవాసుల నిరసన

అమీన్‌పూర్, ఆగస్టు 17 ప్రభాతవార్త : జనవాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు ను వెంటనే విరమించుకోవాలని కెఎస్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ కాలనీవాసులతో కలిసి డిమాండ్ చేశారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కెఎస్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయబోయే సెల్ టవర్ ఏర్పాటుకు నిరసనగా కాలనీవాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాలనీల మధ్య టవర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటాయని, నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు సెల్ టవర్ ఏర్పాటు ను వెంటనే ఆపాలని కోరుతూ కాలనీవాసులు అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ మరియు అమీన్పూర్ పోలీస్ స్టేషన్ లో సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. టవర్ ఏర్పాటు వల్ల దాన్ని నుంచి వెలువడే రేడియేషన్ కు పక్షి పక్షాదులే కనుమరుగైన దాఖలాలు ఉన్నాయని, అట్లాంటిది జనవాసాల మధ్య టవర్ ఏర్పాటుతో కాలనీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పాటు అనారోగ్యాల ఫాలవుతారని వాపోయారు. సెల్ టవర్ ఏర్పాటు విరమించుకోకపోతే కోర్టుకు సైతం వెళ్లడానికి వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్లికార్జునరావు, ఏ శ్రీనివాసరావు, ఆదిత్య, రూపక్ బదియా, కాలనీవాసులు గణేష్, నరసింహ, రాజకుమార్, శివ మోహన్ రెడ్డి, లలిత,పార్వతి,రమ,కళ్యాణి,ఉమా రజియా, తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే

ఝరాసంగం, ఆగస్టు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 8 మంది లబ్దిదారులకు ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 3.51లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందచేశారు. వనంపల్లి గ్రామానికి చెందిన కిందొడ్డి కమలమ్మకు 24వేలు, చిల్కేపల్లికి చెందిన వడ్డేపల్లి నగేష్‌కు 51 వేలు, ఏడాకులపల్లికి చెందిన నడిమిదొడ్డి సూర్య ప్రకాష్‌కు 54వేలు, మాచ్నూర్‌కు చెందిన తహేరాబేగంకు 39 వేలు,ఏల్గోయికి చెందిన సమీనా బేగంకు 51వేలు, బుజ్జమ్మకు 42వేల, కంబాలపల్లికి చెందిన తాటిపల్లి విట్టబాయికి 30వేలు, నీలమ్మకు 60వేల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ఝరాసంగం, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, నర్సింలు, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ మాణిక్‌ప్రభు పాటిల్, చిల్కేపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణరెడ్డి, కిజర్, బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య నిలిచేవారు శతక కవులు : ఎమ్మెల్సీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజల మధ్య నిలిచి, ప్రజల కోసం పాటుబడేవారు శతక కవులని, రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో యువకవి నల్ల అశోక్ రచించిన సుకృతి శతకం పుస్తకాన్ని ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ వృత్తి ఉపాధ్యాయులైన ప్రవృత్తిగా రచనలు చేస్తున్న నల్ల అశోక్‌కు అభినందనలు తెలిపారు. సమాజ శ్రేయస్సుకు సాహిత్యం అవసరమని నాగరికత సారాన్ని తత్వంగా, కవిత్వంగా అందించే సృజనకారులు కవి, రచయితలు ముందు నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ఆడెపు కరుణాకర్, అంకిల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బండకాడి అంజయ్యగౌడ్, కంది శంకరయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, అలాజిపూర్ శ్రీనివాస్, ఉండ్రాళ్ల రాజేశం, నరసింహారావు, మంచినీళ్ల సరస్వతి, రామశర్మ, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, దుర్గం శ్రీనివాస్, నల్ల వెంకటేశం, గుండ్ల రాజు,

సుకృతి శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్,కవులు

మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పిఆర్‌టియు నాయకులు

1న హైదరాబాద్‌లో మహాధర్నా

-వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పిఆర్‌టియు నాయకులు

జహీరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: సిపిఎస్ రద్దు కోరుతూ పిఆర్‌టియు ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను ఆదివారం పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసి రామ్‌రాథోడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసిరామ్ రాథోడ్ మాట్లాడుతూ సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి జహీరాబాద్ డివిజన్ నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు డి శ్రీనివాస్, వరాలు, బాలయ్య, విఠల్, అమర్‌నాథ్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, స్వామి దాస్, శ్రీశైలం, బాగయ్య, అర్జున్‌చౌహాన్, మురళీధర్, తిరుమలేష్, యాదవులు, తుకారాం చౌహాన్, యం అశోక్, ఆనంద్, చిట్టి బాబు, శంకర్, సంగయ్య, బోయ వెంకటేశం, శేఖయ్య, జైసింగ్ చౌహాన్, గోవర్ధన్, హన్మంత్ పవార్, దశ్‌సింగ్ రాథోడ్, జితేందర్, ప్రభు, శివశేఖర్, వీరేశం, శ్రీనివాస్, విజయ్ కుమార్, రమేష్ పవార్, సుధాకర్, లాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు వీడియోలను సృష్టించారు

మున్సిపల్ మేనేజర్ జె.ప్రభాకర్

చేర్యాల, ఆగస్టు 17,ప్రభాతవార్త :

కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు తమ వీడియోలకు (బ్యాగ్‌గ్రౌండ్) సాంగ్స్ మార్పింగ్ చేసి మీడియా, సోషల్ మీడియాకు తెలిపారని చేర్యాల మున్సిపల్ మేనేజర్ జె.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల పంద్రాగస్టు రోజు జెండా వేడుకల అనంతరం ఖాళీ సమయంలో కొంత మంది అధికారులు, సిబ్బంది సినిమా పాటలు పెట్టుకుని డ్యాన్సులు చేశారని మీడియా, సోషల్ మీడియాలో ప్రచురితం అయ్యింది. ఆదివారం ఈ విషయంపై మున్సిపల్ మేనేజర్ స్పందించి మాట్లాడుతూ తమంటే పడని వ్యక్తులు కొంత మంది తప్పుడు వీడియోలను సృష్టించి మీడియాకు, సోషల్ మీడియాకు పంపారని తామందరం దేశభక్తి పాటలతో డ్యాన్సులు వేశామే తప్పా ఎలాంటి తప్పిదం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రేపు బోధన అభ్యాసన పరికరాల ప్రదర్శన

మర్కుక్, ఆగస్టు 17 (ప్రభాతవార్త): ఈనెల 19వ తేదీ మంగళవారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులచే బోధన అభ్యసన పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు. ప్రతి పాఠశాల నుండి తెలుగు, ఆంగ్లం సంబంధించిన మరియు బాషేతర గణితం, పరిసరాల విజ్ఞానంనుండి ఉండే విధంగా కనీసం రెండు, అత్యధికంగా మూడు అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రతి బోధనోపకరణము స్పష్టమైన అభ్యసన సామర్థ్యము సాధించేదిగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చేస్తూ, సంబంధిత సామర్థ్యంను సాధించేదిగా, ఉపాధ్యాయుడు తరగతి గదిలో సులభంగా ఉపయోగించేదిగా ఉండాలని, వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగించకుండా తక్కువ ఖర్చుతో సృజన శీలంగా కొత్తగా ఉండాలన్నారు. బహుళ ప్రయోజకారిగా ఉంటే మరీ మంచిదన్నారు. మండలంలో ఎంపికైన ఉత్తమ మొదటి టిఎల్ఎంకు రూ.వెయ్యి, ద్వితీయ టిఎల్ఎంకు రూ.500 ప్రశంసాపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ఉదయం 10 గంటల వరకు మర్కుక్ పాఠశాలకు చేరుకొని వారికి కేటాయించిన స్థలములో ప్రదర్శన చేయాలని తెలిపారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి అవసరం

ఎస్ఐ దోమ సుజిత్

న్యాల్‌కల్, ఆగస్టు 17, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పినిసరి అని ఎస్ఐ దోమ సుజిత్ అన్నారు. గ్రామాల్లో ప్రతిష్టించే చిన్న, పెద్ద తేడా లేకుండా వినాయకుడిని ప్రతిష్టించుకుంటే విధిగా అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. లంబోదరుడిని మండలం వివరాలను తాము పేర్కొన్న లింక్‌లో నమోదు చేసుకుని ఒక సెట్ జిరాక్సు పత్రాలను పోలీసు ఠాణాలో అందచేయాలన్నారు. ఏకదంతుడి మండపాల వివరాలు అందిస్తేనే ఉత్సవాలు పూర్తయ్యే వరకు పోలీసులు అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకునే అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు. పార్వతీ తనయుడు విఘ్నేశ్వరుడిని ప్రతిష్టించుకునే నిర్వాహకులు తమ మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్ఐ దోమ సుజిత మండల ప్రజలకు సూచించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

మునిపల్లి, ఆగస్టు 17(ప్రభాతవార్త): మునిపల్లి మండలం బుదేరాలో ఆదివారం శ్రీసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. 147 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ సంర్భంగా శ్రీసాయి సేవా సమితి ఆర్గనైజర్ డాక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ పల్లెలలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదల కోసం శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో బిపి,షుగర్ కంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. కంటి బాధ ఎక్కువ ఉంటే ట్రస్ట్ ద్వారా ఆపరేషన్ చేయిస్తామన్నారు. ఎవరికైనా ఎక్కువ ఇబ్బందులు ఉంటే ట్రస్టు ద్వారా ఆపరేషనుకు అవసరమైన సహాయం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం శిబిరం సభ్యులు డాక్టర్ ఉపేందర్, కంటి డాక్టర్ ప్రకాష్ శెట్టి ,డాక్టర్ దివ్య, డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ సురేందర్ ,డాక్టర్ రమేష్‌లు గ్రామస్తులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో వీధి దీపాలు ఏర్పాటు

కొల్చారం, ఆగస్టు 17(ప్రభాతవార్త): మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో సంగన్నాగారి మధు ఆధ్వర్యంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని వీధి విద్యుత్ దీపాలు చెడిపోవడంతో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు లేక ఇబ్బందులకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా మరమ్మతులకుగురైన వాటి స్థానంలో ఆదివారం నూతన వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అంతే కాకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగాన్నగారి శంకర్‌గౌడ్ గ్రామ కారోబర్ విఠల్, గోపాల్ పాల్గొన్నారు.

సింగూరు గురుకులంలో విద్యార్థులకు అస్వస్థత

-పాఠశాలలో వైద్య శిబిరం

పుల్‌కల్, ఆగస్టు 17, ప్రభాతవార్త: మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సింగూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మూడురోజులుగా విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయికిరణ్ పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేపడుతున్నారు. 22 మంది విద్యార్థులకు పైగా అస్వస్థతకు గురవగా స్పందించిన డాక్టర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య అందిస్తుండటంతో అనేక మంది విద్యార్థులు ఆనారోగ్యం నుంచి కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు పాఠశాల డాక్టర్ సాయికిరణ్ వివరించారు. విద్యార్థులు అస్వస్థతకు గురయినట్లు తెలుసుకున్న పోషకులు పాఠశాలకు చేరుకుని తమ చిన్నారులను ఇండ్లకు తీసుకుపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభాతవార్త ప్రిన్సిపాల్ ఆగమయ్య దృష్టికి తీసుకుపోగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలు,వర్షాలు కురుస్తుండటంతో విద్యార్థులు వైరల్ ఫీవర్‌కు గురయినట్లు తెలుస్తోందని, పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నామని, పోషకులు, విద్యార్థులు ఆందోళన పడాల్సిన పనిలేదని ప్రిన్సిపాల్ ఆగమయ్య పేర్కొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై విషప్రచారం

బెజ్జంకి, ఆగస్టు 17,ప్రభాతవార్త : ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా కొరత సమస్యను రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దడం విడ్డూరంగా ఉందని రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటిలో కోతలు విధిస్తూ ఆ సమస్యను రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దడం సిగ్గు చేటని అన్నారు. బీజేపి పార్టీ నుండి 8మంది ఎంపిలు ఉండి కూడా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్,బీజేపి పార్టీలు ఓర్వలేకపోతున్నాయని అన్నారు.

గొల్లపల్లిలో మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు

నర్సాపూర్ ఆగస్టు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ నిర్మాణ దాత బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ పూజారి వేద పండితులు హరిప్రసాద్ శర్మ వేద మంత్రాల మధ్యన శ్రీ మల్లికార్జున స్వామి కి అభిషేకం, పత్రి పూజ, నమ్మకం ,చమకం వంటి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రతి ఆదివారం ఈ ఆలయంలో ఆ